

రాష్ట్రపతి అవార్డుకు విద్యార్థులు ఎంపిక




రాష్ట్రపతి అవార్డుకు ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

రాష్ట్రపతి చేతుల మీదుగా అందించే గోల్డెన్ యారో అవార్డుకు వాల్మీకిపురం పంచాయతీ ప్యారంపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. అన్నమయ్య జిల్లా నుంచి ఆరుగురు ఎంపిక కాగా, వాల్మీకిపురం మండలం నుంచి శ్రీనివాసులు, అభిషేక్‌లు ఎంపిక కావడం విశేషం. ఈ విద్యార్థులు స్కౌట్స్‌లో ప్రత్యేక శిక్షణ పొంది ప్రత్యేక ప్రతిభను చాటినందుకు గానూ వీరు రాష్ట్రపతి అవార్డుకు ఎంపికయ్యారు. ఈ నెల 19 నుంచి 23 వరకు హర్యానాలో జరిగే గోల్డెన్ యారో అవార్డు మహోత్సవంలో విద్యార్థులు పాల్గొని, ఈ అవార్డును అందుకోనున్నారు. విద్యార్థుల ఎంపిక పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఆలకిస్తారా?



- చక్కెర పరిశ్రమకు మోక్షమేదీ
- ప్రశ్నార్థకంగా కడప రోడ్ల విస్తరణ
- అటకెక్కిన స్ట్రోమ్‌డ్రెయిన్ల హామీ
- జిజిహెచ్‌లో సూపర్‌స్పెషాలిటీ సేవలేవీ?
- 'ఆర్కిటెక్చర్' నిర్మాణ పనులకు మోక్షమెప్పుడో
- నేడు జిల్లాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటన

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా వ్యవసాయాధారిత ఆర్థికాభివృద్ధికి వెన్నెముక చెన్నూరు సహకార చక్కెర పరిశ్రమ. అటువంటి వ్యవసాయ అనుబంధ పరిశ్రమ పునరుద్ధరిస్తానని ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సాక్షిగా ఇచ్చిన హామీ నీరోడుతోంది. ప్రతిపక్ష నాయకుని హోదా నుంచి నేటి వరకు జిల్లా అభివృద్ధికి ఇచ్చిన హామీలు, ముఖ్యమంత్రి హోదాలో చేసిన శంకుస్థాపనల వరకు నిధుల విడుదల, పెండింగ్ పనుల పురోగతికి ఇచ్చిన హామీలు అమలుకు ఆమడదూరంలో ఉన్నాయని చెప్పకోవచ్చు. కడప నగరంలోని నాలుగు ప్రధాన రహదారుల విస్తరణ పనులకు నిధుల కొరత వెంటాడుతోంది. కడప నగరంలో నాలుగు స్ట్రోమ్‌వాటర్ డ్రెయిన్లు, ఆర్కిటెక్చర్ యూనివర్శిటీ భవన నిర్మాణ ఏర్పాటు, జిజిహెచ్ సూపర్‌స్పెషాలిటీ సేవలు అమలుకు ఆమడ దూరంలో నిలవడం తెలిసిందే. రూ.454కోట్ల జిజిహెచ్ బోధనాస్పత్రి, సైక్రియాటిక్, కేన్సర్‌బ్లాక్, సూపర్ స్పెషాలిటీ బ్లాక్ పనులు, రాజీవ్ పార్క్ పనులు, కొప్పర్తి పైప్‌లైన్ పనులు, హజ్‌హౌస్ పెండింగ్ పనులు, గోపవరంలో సెంచూరి ప్లైవుడ్స్ పరిశ్రమలు, అడుగు ముందుకు పడని వైనం నెలకొంది. బుధవారం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గంలో ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరవుతున్న నేపథ్యంలో కథనం.

చెన్నూరు చక్కెర పరిశ్రమ పునరుద్ధరణకు హామీ అటకెక్కింది. మూడు కమిటీలు ముచ్చటగా సర్వే చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. గత పర్యటన సందర్భంగా పరిశ్రమ ఉద్యోగులకు సంబంధించిన రూ.16 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదల చేసి, పునరుద్ధరణ పనుల పట్ల ఉదాసీనత వ్యక్తం చేయడం ఆందోళన కలిగిస్తోంది.

- 2007లో కీ.శే మాజీ ముఖ్యమంత్రి అప్పటి వైఎస్ సర్కారు తల పెట్టిన రూ.72 కోట్లతో కడపలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ పెండింగ్‌లో పడింది. రాంకీ కాంట్రాక్టు సంస్థ టెండరును దక్కించుకుంది. 2015 నాటికి 68 శాతం పనులు పూర్తి చేసింది. ఇరిగేషన్, ఆర్ అండ్‌బి శాఖల అవాంతరాల నేపథ్యంలో చేతు లెత్తేసింది. టిడిపి సర్కారు 20 18లో హైదరాబాద్‌కు చెందిన శ్రీసాయి కన్‌స్ట్రక్షన్ కంపెనీకి 108.41 కోట్లతో భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ కాంట్రాక్టును దక్కించుకున్నప్పటికీ ఎటువంటి స్పందన లేకుండా పోయింది.
- రూ.305 కోట్లతో కడపలోని అన్నమయ్య సర్కిల్, గోకుల్ లాడ్జి సర్కిల్, మాసాపేట సర్కిల్, వైజంక్షన్ సర్కిల్‌లోని రహదారుల విస్తరణ పనులు టెండర్ల దశను దాటడం లేదు.
- రూ.70 కోట్ల విలువైన స్ట్రోమ్ డ్రెయిన్‌ల ఏర్పాటు హామీ అటకెక్కి ంది. ప్రతి ఏటా కురుస్తున్న వర్షాల ధాటికి నగరం మునుగుతోంది. ఈనే పథ్యంలో కడపలో స్ట్రోమ్‌డ్రెయిన్ కాల్వల ఆక్రమణలను తొలగించి విస్త రణ పనులు చేపట్టడానికి ఇచ్చిన హామీ నిధులు లేక నీరోడుతోంది.
- రూ.454 కోట్ల విలువ కలిగిన జిజిహెచ్ బోధనాస్పత్రి, కేన్సర్, సైక్రియాటిక్, సూపర్ స్పెషాలిటీ హోదా పనులు సా..గుతూనే ఉన్నాయి. ఎప్ప టికి పూర్తవుతాయో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది.
- రూ.345 కోట్లతో కూడిన ఆర్కిటెక్షర్ యూనివర్శిటీ పనులకు ఆర్కి టెక్ట్ దశను దాట లేదు. ఫలితంగా యూనివర్శిటీ నిర్మాణం ఎప్ప టికి సాకా రమవుతుందో తెలియని దుస్థితి దాపురించింది.
- రూ.12 కోట్లతో కూడిన హజ్‌హౌస్ పెండింగ్ పనులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియడం లేదు. నిధుల లేమి కారణంగా సకాలంలో పూర్తి చేయడంపై సందేహాలు వ్యక్తమవుతున్న వైనం నెలకొంది.
- రూ.150 కోట్ల విలువ కలిగిన కొప్పర్తి పారిశ్రామికవాడ నీటిపైప్ లైన్ పనులపై అయోమయం నెలకొంది. కొప్పర్తిలో పరిశ్రమల ఏర్పాటుకు నీటి కొరత కారణంగా జంకుతోంది. కొప్పర్తి పారిశ్రామికవాడలోని వైఎస్ఆర్ క్లస్టర్లలో ఏర్పాటు చేసిన పరిశ్రమలు ఎప్పటికి కార్యకలాపాలు సాగిస్తాయో తెలియడం లేదు. చెప్పుకోదగిన రీతిలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చిన దాఖలా ల్లేవు.
- కడప, ప్రొద్దుటూరు పాల పరిశ్రమల కార్యకలాపాలు ఆశించిన రీతిలో సాగడం లేదు. ప్రొద్దుటూరులో మూలన పడిన పాల పరిశ్రమ ఆస్తుల తనఖా పెట్టిన నేపథ్యంలో సుమారు రూ.90 కోట్లు చెల్లింపులకు నోచుకోకపోవడం లేదు. జగనన్న పాలవెల్లువ వంటి పథకంలో భాగంగా పునరుద్ధరణ కార్యకలాపాలను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
- కడపలో రెండవ ఆర్టీసీ డిపో, సిటీ బస్సుల సదుపాయాలు అందని ద్రాక్ష చందంగా ఊరిస్తుండడం గమనార్హం. జిల్లావాసే ఆర్టీసీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మల్లికార్జునరెడ్డి రావడంతో ఆశాభావం వ్యక్తమవుతో ంది.
- రూ.12 కోట్లతో కూడిన బుగ్గవంక ప్రహరీకి ఇరువైపులా రహదారి నిర్మాణ పనులు ఆశించిన రీతిలో సాగలేదు. బ్యూటిఫికేషన్, లైటింగ్ సిస్టమ్ వంటి పనులు ఎప్పుడు ఏర్పడతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది.
- జిఎన్ఎస్ఎస్ ఫేజ్-1లో భాగమైన సర్వరాయసాగర్, వామికొండ, రిజర్వాయర్లు ఎప్పటికి సాకారమవుతాయో తెలియడం లేదు. ఇటీవల జిల్లా నీటిపారుదలశాఖ రూ.212 కోట్ల తో కూడిన ప్రతిపాదనలు పంపించినప్పటికి పాలనాపరమైన అనుమతుల మంజూరు కోసం నిరీక్షించాల్సి వస్తోంది.
- అన్నమయ్య రిజర్వాయర్ రూ.777 కోట్లతో కూడిన పునరుద్దరణ ప్రక్రియ టెండర్ల దశను దాటడం లేదు. పింఛా ప్రాజెక్టు పునరుద్దరణ పనులు ఆచరణకు నోచుకోవడం లేదు.

ఫేస్ యాప్‌ను రద్దు చేయాల్సిందే

కలెక్టరేట్ ఎదుట విఆర్‌ఎల ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల డిమాండ్



ధర్నాలో పాల్గొన్న విఆర్‌ఎలు, సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విఆర్‌ఎలకు ఫేస్ యాప్‌ను అమలు చేయవద్దని, వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.చంద్రశేఖర్, ఎ.రామాంజులు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎపి రెవెన్యూ సహాయకుల సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ ఎస్.అల్లా బకాష్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి విఆర్‌ఎలకు ఇచ్చిన వాగ్దానాలు మరచి పోవడం చాలా దుర్మార్గమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విఆర్‌ఎలు రెవెన్యూ శాఖకు చాలా కీలకమని పొగిడిన ముఖ్యమంత్రి అధికారంలోకి రాగానే విఆర్‌ఎల చేసిన సేవలు మరచిపోయారా అని ప్రశ్నించారు. విజయవాడలో తాము చేసి ఆందోళన పాల్గొని మద్దతి ఇచ్చి తమ ప్రభుత్వం వస్తానే కనీస వేతన రూ.18 వేలు ఇస్తానని చెప్పి మూడున్నర సంవత్సరం జరుగుతున్నా మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో సిఐటియు పోరాటం చేసి సాధించుకున్న డిఎను ఒక్కొక్క విఆర్‌ఎ దగ్గర నుండి రూ.11 వేలు వసూలు చేయడం చాలా దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి డిఎ రూ.300తో కూడిన వేతనం ఇవ్వాలన్నారు. ఇచ్చిన వాగ్దానాలు అన్నింటినీ నెరవేర్చాలని తెలిపారు. రూ.10,500 లతో కుటుంబం ఎలా బతుకుతుందని ప్రశ్నించారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని లేకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు. విఆర్‌ఎలు ఐక్యతద్వారా మన సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు పేరు చెబుతూ, గౌరవ వేతనంతో పనిచేసే, వీఆర్‌ఎలకు, సంక్షేమ పథకాలు వర్తించడం లేదని తెలిపారు, అర్హత కలిగిన వారికి ప్రమోషన్ ఇవ్వాలని, నామినేళ్లను విఆర్‌ఎలుగా గుర్తించాలన్నారు. అటెండర్, వాచ్‌మెన్, డ్రైవర్ ఇలాంటి కాళీ పోస్టులను విఆర్‌ఎల ద్వారా భర్తీ చేయాలన్నారు. జిల్లా కన్వీనర్ అల్లాబకాస్ మాట్లాడుతూ విఆర్‌ఎలకు ఫేస్ యాప్ పెట్టడం ద్వారా, ఉన్న ఉద్యోగానికి ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. ఇంటి స్థలం, భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర గ్రామ సేవకుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆఫీసులో డిఆర్‌ఒ సత్యనారాయణకు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో విఆర్‌ఎల సంఘం జిల్లా కో-కన్వీనర్ భోగేశ్వరయ్య, రాజంపేట డివిజన్ అధ్యక్షులు కొరముట్ల సుధాకర్, రైల్వేకోడూరు అధ్యక్షులు, రేవతి, లక్ష్మీకర్, రాయచోటి నరసింహులు రెడ్డిశేఖర్, నాగేంద్ర, సంబేపల్లి రెడ్డెన్న , రెడ్డిభాష, రామేశ్వరి కుమార్, సుబ్రహ్మణ్యం, రాజంపేట నాయకులు నర్సింలు, ఓబులవారిపల్లి, ప్రసాద్, పుల్లంపేట వెంకటసుబ్బయ్య, చిట్వేలు సుబ్బరాయుడు, నందలూరు నర్శింహులు, ఈశ్వరమ్మ, పీలేరు ఆంజనేయులు, పెదమండ్యం బుడాన్ భాష, రెడ్డి రాణి, చలపతి, గుర్రంకొండ బాలాజి, నిమ్మనపల్లి ఓబయ్య, రవీంద్ర, కురబలకోట రామచంద్ర నాయుడు, తంబల్లపల్లి నగేష్ శివకుమార్, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- డిసిసిబి సిఇఒ రాజేంద్ర కుమార్



మాట్లాడుతున్న డిసిసిబి సిఇఒ రాజేంద్రకుమార్

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలోని రైతులందరూ బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా బ్యాంకు మేనేజర్లు రైతులకు సహకరించాలని డిసిసి బ్యాంకు సిఇఒ రాజేంద్రకుమార్ బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ అధ్యక్షతన జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రబీ, ఖరీఫ్ సీజన్లలో రైతులు సాగుచేసే పంటల వ్యయానికి తగ్గట్టుగా బ్యాంకులు రుణ సౌకర్యం కల్పించి సహకరించాలని బ్యాంకర్లకు సూచించారు. రైతులు తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో సక్రమంగా చెల్లించాలన్నారు. ఇలా చెల్లించడం వల్ల బ్యాంకర్లు రైతులకు రుణ మంజూరులో అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ జిల్లాలో రైతులు సాగు చేసే వివిధ పంటలకు సంబంధించి పంటల సాగు వ్యయానికి తగ్గట్టుగా బ్యాంకులు రుణ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. రైతులు పండించే అన్ని రకాల పంటలకు మరియు ఆవులు, గొర్రెలకు కూడా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు అధికారుల సమన్వయంతో రైతులకు ఇచ్చే రుణ వ్యయ్యాన్ని నిర?యించడం జరిగిందని రైతులందరూ బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృక్మిద్ధి చెందాలన్నారు. రైతులు నూతన ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించేందుకు వ్యవసాయ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాబార్డ్ డిబిడి విజయవిహారి, ఎల్‌డిఎం వెంకటేశ్వరరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ బ్యాంక్‌ల మేనేజర్లు పాల్గొన్నారు.



పోలీసు అవుట్ పోస్టు ప్రారంభంలో పాల్గొన్న ఎస్‌పి, సిబ్బంది

హార్సిలీహిల్స్‌లో అవుట్ పోస్టు

- వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో పోలీసు అవుట్ పోస్టును తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మరో మంచి కార్యక్రయం చేపట్టినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. పోలీసులు మీ స్నేహితులే అనే భావనను తీసుకురాగలిగామని, ఇంతకుముందు జరగని రీతిలో పోలీస్ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లలో రిసెప్షనిస్టులు పెట్టి తోడుగా నిలిచే కార్యక్రమం చేపట్టామన్నారు. పర్యాటకుల భద్రత కోసమే ఈ టూరిస్ట్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. యాత్రికులు నిర్భయంగా పర్యాటక ప్రదేశాల్లో గడిపేందుకు ఈ పోలీస్ స్టేషన్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, మదనపల్లి డిఎస్‌పి కేశప్ప, సిఐ శివాంజనేయులు, ఎస్ఐలు రామ్మోహన, సుకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు కనీస సామర్థ్యాలు కలిగి ఉండాలి

ప్రజాశక్తి-రాయచోటి

పాఠశాలలో చదివే విద్యార్థులందరూ కనీస సామర్థ్యాలు కలిగి ఉండాలని లిప్ (లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం) రాష్ట్ర పరిశీలకులు విజయకుమార్ అన్నారు. మంగళవారం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న అభ్యసనా అభివృద్ధి కార్యక్రమాన్ని (లిప్) పరిశీలించారు. కోవిడ్ కారణంగా పాఠశాలలు చాలా రోజులుగా మూతపడి ఉండడంతో విద్యార్థుల సామర్థ్యాలపై ప్రతికూల ప్రభావం పడిందన్నారు. గత తరగతులలో నేర్చుకున్న అంశాలలో కూడా వెనకబడ్డారన్నారు. ఈ కారణం చేత ప్రభుత్వం విద్యార్థులలో కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి లిప్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అనంతరం లిప్ డిస్టిక్ రిసోర్స్ పర్సన్ వసంత మాట్లాడుతూ లిప్ కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయడానికి మొదట విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయాలన్నారు. ఇందుకోసం ప్రారంభ పరీక్ష,నెలవారి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ పరీక్షలలో విద్యార్థులు చూపిన ప్రతిభ ఆధారంగా వారిని గ్రేడులుగా విభజించి వెనుకబడిన పిల్లలకు ప్రత్యేకంగా బోధించాలన్నారు. బోధనతో పాటు సాధనకు ప్రాధాన్యత ఉండాలన్నారు.మార్చి చివరినాటికి విద్యార్థులందరూ చదవడం, రాయడం, అంకగణితములందు సంపూర్ణ సామర్థ్యాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, డిస్టిక్ రిసోర్స్ పర్సన్ శంకరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సంజీవయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పేదల పక్షపాతి దామోదరం సంజీవయ్య

ప్రజాశక్తి-రాయచోటి

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య పేదల పక్షపాతని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎస్.అల్లా బకాస్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య 102వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38 ఏళ్ల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి కావడం గొప్ప విశేషమన్నారు. సంజీవయ్య నిరాడంబరుడు, ఆదర్శ ప్రాయుడని అసలుసిసలు కాంగ్రెస్ వాది, గొప్ప పరిపాలనాదక్షుడని పేర్కొన్నారు. 63 ఏళ్ల క్రితమే దళితుడైన సంజీవయ్యను ముఖ్యమంత్రిగా, ఎఐసిసి జాతీయ అధ్యక్షునిగా చేసిన పార్టీ దళితులకు విద్య, ఉద్యోగ, రాజకీయాలలో రిజర్వేషన్స్ కల్పించింది కాంగ్రెస్ పార్టీనేనని పేర్కొన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్‌కు చట్ట బద్ధత కల్పించిందన్నారు. సంజీవయ్య స్ఫూర్తితో ప్రతి దళితుడు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త దేశం కోసం, కాంగ్రెస్ కోసం అంకిత భావంతో కృషి చేయాలని తెలిపారు. మంచి పరిపాలన అధ్యక్షుడు ఎస్సీ, ఎస్టీ నాయకుడు అన్నారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, పిసిసి సభ్యులు ఖదీర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఖాదర్ ఖాన్, నియోజకవర్గ మహిళా ప్రెసిడెంట్ రవణమ్మ, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ ఖలీద్‌బాషా పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరపాలి

ప్రజాశక్తి-రాయచోటి

ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటిలో ఇంజినీరింగ్ విద్యార్థి మంగిర అఖిల మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, ఉన్నతాధికారులతో సమగ్రమైన విచారణ జరిపించాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈశ్వర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని భోగ్యంపల్లిలో అఖిల తల్లి, బంధువులను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి విచారణ చేయకుండానే ప్రేమ వ్యవహారం విఫలం కావడం వలన అఖిల ఆత్మహత్య చేసుకున్నదని అధికారులు చెప్పడం సరైంది కాదన్నారు. ఆత్మహత్యపై పలు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. అఖిల ప్రాణాలు కోల్పోయిన వెంటనే యాజమాన్యం ఆమె తల్లిని పిలిపించడం ఆలస్యం చేసిందన్నారు. మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారన్నారు. ఈ సంఘటనకు ఎవరు బాధ్యులు అనేది యాజమాన్యానికి స్పష్టంగా తెలిసే ఉంటుందని పేర్కొన్నారు. వారు వాస్తవాలను దాచి పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు ఇడుపులపాయలో చాలా జరిగాయని ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొని జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, భారత నాస్తిక సమాజం రాయలసీమ కన్వీనర్ తాతయ్య, రజక సంఘం నాయకులు శ్రీనివాసులు, రాజా, వెంకటేష్, ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి శంకర్ ఉపాధ్యక్షులు చల్లారెడ్డయ్య శ్రీరాములు, స్వర్ణకారుల సంగం అక్బర్ అలీ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్న జగన్ : ఆర్ఆర్

ప్రజాశక్తి-రాయచోటి

వైసిపి ప్రభుతం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అప్పులపాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో దిగువ అబ్బవరం, కమ్మపల్లెలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఇంటింటికీ తిరిగి స్వయంగా తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటి అసెంబ్లీలో అధికార పార్టీకి చెందిన మంత్రులు ఎమ్మెల్యేలు బూతులు మాట్లాడుతుంటే రాష్ట్ర ప్రజల సిగ్గుతో తలదించుకొని ఇదేం కర్మ మన రాష్ట్రానికి అంటూ మధనపడుతున్నారని పేర్కొన్నారు. 151 మంది ఎమ్మెల్యేలను గెలిపించి అధికారం కట్టబెడితే వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. దేవాలయం లాంటి అసెంబ్లీని ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగించడం లేదని దీనివల్ల ప్రజా సమస్యల పరిష్కారం కావడం లేదన్నారు. నిత్యావసర సరుకులు ధరలతో పాటు ఇసుక కంకర విద్యుత్, బస్ టికెట్ ధరలు విపరీతంగా పెంచి సామాన్యులను ఇక్కట్లు గురి చేస్తున్నారని ఆరోపించారు. మౌలిక వసతులు కల్పనలో కనీసం గోతులతో కూడిన రహదారులను పట్టించుకోవడంలేదని కొత్త పరిశ్రమలు కాదు కదా ఉన్న పరిశ్రమలు ముఖ్యమంత్రి చర్యల వల్ల ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని వీటితోపాటు ఉపాధి కరువై యువత కూడా వలస పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర జనాభాలో 50 శాతంకు పైగా జనాభాగా ఉన్న బిసిలకు కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను ఇతర పథకాలకు మళ్లించి వారికి అన్యాయం చేస్తున్నారన్నారు. మూడున్నర సంవత్సరాల నుండి బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వివిధ కులవ ృత్తులు చేసుకుంటూ జీవనం సాగించే బిసిల అభివృద్ధి పురోభివృద్ధి మృగ్యమైపోయిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు సుబ్బయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు ,చిట్టి వెంకటరమణ, చినపురెడ్డి, రామచంద్ర, ప్రదీప్ రాయల్, రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమాల ఖాదర్‌వలి, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి వతన్ నిస్సార్, క్లస్టర్ ఇన్‌ఛార్జి రమణారెడ్డి, సర్పంచ్ పల్లెపు వాసు, మాజీ కౌన్సిలర్ మహబూబ్ భాష ,సోనిరాజ్ కలిమ్, వీరభద్ర ఆలయం మాజీ మార్కెట్ ఛైర్మన్ ఎద్దుల లక్ష్మీ ప్రసాద్, న్యూఆంధ్ర ముబారక్, వతన్ సలీమ్, ఇలియాజ్, మహబూబ్ భాష, బసయ్య, శివరామ్, మహేంద్ర, హాజీ పాల్గొన్నారు.



అబ్బవరంలో రమేష్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు



సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ శైలజ

ఉత్సాహంగా సైక్లోథాన్

ప్రజాశక్తి-రాయచోటి

ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలో మెగా సైక్లోథాన్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. అదనపు డిఎంహెచ్ఒ డాక్టర్ శైలజ జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతీ హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో ఉచిత అసంక్రమిత వ్యాధుల మెడికల్ క్యాంప్ నిర్వహించామన్నారు. జీవనశైలిలో మార్పులు పాటించడం వల్ల ఆరోగ్యం పొందవచ్చునన్నారు. జిల్లా ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శేషగిరి బాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 374 హెల్త్ వెల్నెస్ సెంటర్స్ ఉన్నాయని తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ సిరోమని మాట్లాడుతూ హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో అందుచున్న సేవలు అందరికీ తెలిసేలా చేయాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, డిఐఒ డాక్టర్ ఉషశ్రీ, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డిఎన్ఎంఒ డాక్టర్ విషువర్ధన్‌రెడ్డి, డిఎంఒ వేణుగోపాల్, ఎస్ఒ ఓబుల్‌రెడ్డి, హెచ్ఇఒ సత్యనారాయణ, సిహెచ్ఒ యాదవ్, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, పర్యవేక్షకులు వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని స్థానిక ఆరోగ్య కేంద్రంలో సైక్లోథాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ మనోజ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజా, డాక్టర్ సామి శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుల్వామా దాడిలో మరణించిన సైనికులకు నివాళులు

ప్రజాశక్తి-రాయచోటి

పుల్వామా దాడిలో మరణించిన సైనికులకు స్థానిక అర్చన విద్యా సంస్థలలో కరస్పాండెంట్ పి.మదన్‌రెడ్డి, ఆయన సతీమణి లక్ష్మి, మద్దిరాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైనికులు ఫోటోలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ జైసే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ జరిపిన దాడిలో అమరవీరులైన సైనికుల గురించి వివరించారు. భవిష్యత్తులో విద్యార్థులంతా బాగా చదువుకొని ఇండియన్ ఆర్మీలో ఉద్యోగాలు సాధించి దేశ సేవ చేయడానికి ముందుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్చన విద్యా సంస్థల ప్రిన్సిపల్ డాక్టర్ టి.మౌలాలి, వెటర్నరీ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ రమేష్, నారాయణరెడ్డి, రఫీ, రాజశేఖర్ నాయుడు, ముత్యాల దేవి, శ్రీవాణి విద్యార్థులు పాల్గొన్నారు.



నల్లని దుస్తులు ధరించి బ్లాక్‌డే నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రేమికులకు రోజు వద్దు..బ్లాక్‌డేనే ముద్దు

ప్రజాశక్తి -కలకడ

ప్రేమికుల రోజు వద్దు బ్లాక్‌డేనే ముద్దు అంటూ యువత ముందుకు వెళ్లారు. మండల కేంద్రమైన కలకడ ఎస్‌వి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రేమికుల రోజుకు స్వస్తి పలికారు. దేశ రక్షణ కోసం సైనికులు తమ ప్రాణాలు సైతం అర్పించి దేశాన్ని కాపాడిన రోజును బ్లాక్ డేగా దేశం ప్రకటించింది. దేశ రక్షణ కోసం 43 మంది తమ ప్రాణాలను అర్పించి దేశాన్ని కాపాడిన సంఘటన మరువలేనిదని అన్నారు. సైనికుల కోసం ప్రేమికుల రోజున పక్కనపెట్టి యువత బ్లాక్‌డే ను నిర్వహించుకోవడం విశేషం. ఈ క్రమంలో కళాశాలను విద్యార్థులు నల్లని దుస్తులు ధరించి బ్లాక్ డేని నిర్వహించుకున్నారు.

45 ఏళ్లుగా మాగోడు పట్టించుకోలేదు..!

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండల పరిధిలోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానాన్ని నమ్ముకొని జీవిస్తున్న తమ గోడును దేవాదాయశాఖ అధికారులు పట్టించు కోలేదని మల్లయ్యదార్లు ఆవేదన వ్యక్తం చేశారు. వయసు పైబడి నడవలేని స్థితిలో బిక్షాటన చేసుకొని దుర్భర జీవితాన్ని గడుపుతున్నామని అన్నారు. శ్రీశైలం తరువాత రాష్ట్రంలోనే మల్లయ్య కొండ రెండవ స్థానంలో ఉందని పేర్కొన్నారు. ప్రతి శివరాత్రికి జరిగే ఉత్సవాలకు బురుజుకురవపల్లికి చెందిన శారదయ్య, ఈశ్వరయ్య, చిన్నప్ప, మల్లయ్య, పెద్దమల్లయ్య, వెంకటప్ప, రెడ్డన్నల బృందం మల్లయ్య కుక్కల వేషం ధరించి బ్రహ్మోత్సవాలు గురించి ప్రచారం చేస్తూ బిక్షాటన చేస్తామని తెలిపారు. శివరాత్రి సమీపిస్తుండటంతో మల్లయ్య వేషాలు ధరించి పిల్లన గ్రోవులు ఊదుతూ నాట్యాలు చేస్తామని చెప్పారు. దేవాదాయశాఖ అధికారులు మా కళలకు ప్రాధాన్యమిచ్చి ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరారు.

26న జిల్లా స్థాయి హిందీ ప్రతిభ పరీక్ష

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈనెల 26వ తేదీన ప్రేమ్ చంద్ హిందీ భవన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థుల కోసం ఉమ్మడి కడప జిల్లా స్థాయి హిందీ ప్రతిభా పరీక్షను పట్టణంలోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు సొసైటీ వ్యవస్థాపకులు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ తెలిపారు. ఏప్రిల్ లో జరగబోవు హిందీ పబ్లిక్ పరీక్షలో మంచి మార్కులు సాధించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా తమ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.3 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.2 వేలు నగదు, తృతీయ బహుమతిగా వెయ్యి రూపాయల నగదు అందజేస్తామని పేర్కొన్నారు. రెండు ప్రోత్సాహక బహుమతులు కూడా అందిస్తామని చెప్పారు. పూర్తి వివరములకు 6303701314 నంబరును సంప్రదించాలని తెలిపారు.



షమీ కుటుంబ సభ్యులకు నగదును అందజేస్తున్న బేపారి మహమ్మద్‌ఖాన్

గాయపడిన అంబులెన్స్ డ్రైవర్‌కు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

పీలేరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వేలూరు సిఎంసిలో చికిత్స పొందుతున్న మదీనా మస్జిద్ అంబులెన్స్ డ్రైవర్ షమీ వైద్య ఖర్చులకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రూ.25వేలు ఆర్థిక సాయం అందజేశారు. షమీ ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులు, మసీదు కమిటీ సభ్యులను అడిగి తెలుసు కున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కూడా ఆర్థిక సహాయం అందచేస్తామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. వైసిపి నాయకులు బేపారి మహమ్మద్‌ఖాన్ రూ.25 వేలు ఆర్థిక సాయం అందచేశారు. ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి, బేపారి మహమ్మద్ ఖాన్ లకు బాధితుడి కుటుంబ సభ్యులతో కృతజ్ఞతలు తెలిపారు.



నాగేశ్వరరావును పరామర్శిస్తున్న ప్రసాద్‌బాబు

టిడిపి నాయకుడిని పరామర్శించిన 'సుగవాసి'

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని బొరెడ్డిగారిపల్లెలో కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి నాయకుడు పూజారి నాగేశ్వరరావును టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు, టిడిపి నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబు మంగళవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగు యువత అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సాయిప్రసాద్ రెడ్డి, వీరాంజి, బాబ్జీ, జుల్ల, జాఫర్, మున్నా, నాగార్జున, ఓబులరెడ్డి, జనార్ధన్, పాకాల రవిచంద్ర, సురేష్, సదాశివ రామాంజులు నాయుడు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో 'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 19వ రోజు సత్యవేడు, నగిరి నియోజకవర్గాల మీదుగా నారాయణవనం నుండి పిచ్చాటూరు వరకు జరిగిన పాదయాత్రలో లోకేష్‌తో కలిసి నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అన్నీ కష్టాలే

వల్లూరు : వైసిపి మూడున్నరేళ్ల పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు నిత్యవసర ధరలను అమాంతంగా పెంచడంతో ప్రజలు ఇదేం కర్మ అంటూ ప్రశ్నిస్తున్నారని టిడిపి మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దపుత్త గ్రామంలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకుంటున్న జగన్ సర్కారు రైతుల నుంచి నేటి వరకు ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. పండించే పంటలకు కూడా కనీసం మద్దతు ధర లేదన్నారు. ఏ రకంగా చూసినా రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ప్రజల కష్టాలు తీరాలంటే టిడిపిని గెలిపించాలని కోరారు. ప్రజలతో కలిసి ఇదేం కర్మ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు టి.రాఘవరెడ్డి, వీర సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి, రాజారెడ్డి, దస్తగిరి, ఓబులేసు, శ్రీనివాసులు రెడ్డి పాల్గొనామ్నరు.

అరాచక పాలనకు చరమగీతం తప్పదు : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అవలంబిస్తున్న అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చమర్తి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం దేశంలో ఏ నాయకుడి పాదయాత్రకు లేని అడ్డంకులు లోకేష్ బాబు యువగళం పాదయాత్రకు సృష్టిస్తున్నారని అన్నారు. గతంలో జగన్ రెడ్డి ఏ అడ్డంకులు లేకుండా 4,600 కి.మీ.లు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. పోలీసులు జగన్ రెడ్డికి బానిసలుగా మారి ప్రతినిత్యం లోకేష్ బాబు పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఎవరు ఎన్ని విధాలుగా ప్రయత్నించిన మొక్కవోని దీక్షతో వెనకడుగు వేయకుండా లోకేష్ పాదయాత్ర కొనసాగిస్తున్నారని, యాత్రను పూర్తి చేసి చరిత్ర సృష్టిస్తారని అన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డి విజయం తథ్యమని అన్నారు. ఉద్యోగులకు పదో తేదీ వరకు కూడా జీతాలు పడని పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని తెలిపారు. సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పి, మడమ తిప్పారని విమర్శించారు. ఉద్యోగుల పట్ల జగన్ రెడ్డి వ్యవహరించిన మోసపూరిత వ్యవహారమే నేడు రాంగోపాల్ రెడ్డి విజయానికి బాటలు వేస్తాయని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక, అవినీతి పాలనకు రానున్న ఎన్నికలలో ఉద్యోగులు, ప్రజలు చేసే నిశ్శబ్ద విప్లవాన్ని వైకాపా తట్టుకోలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చమర్తి జగన్ మోహన్ రాజు

సందర్శకులకు సౌకర్యాలు కల్పించండి : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మహాశివరాత్రికి అత్తిరాలకు వచ్చే భక్తులు, సందర్శకులకు సౌకర్యాలు కల్పించాలని సబ్-కలెక్టర్ ఫార్మన్ అహ్మద్‌ఖాన్ అధి .కారులను ఆదేశించారు. మంగళ వారం సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్తిరాల శైవ పుణ్య క్షేత్రానికి రాకపోకలు జరుపు భక్తాదులకు రవాణా పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. దేవస్థానంలో బారికేడ్లు, సత్వర దర్శన ఏర్పాట్లు, స్నానాలకు, దాహర్తి నివారణకు, తాగు నీటివసతి కల్పించాలని కోరారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా పరిష్కరించాలని మునిసిపాలిటీ అధికార ప్రతినిధులకు సూచించారు. ఆటోలు దేవాలయ పరిసరాలకు రాకుండా ప్రత్యేక నిలుపుదలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మోటార్ వెహికల్ శాఖ ప్రతినిధులను కోరారు. వైద్య సహాయకులు భక్తులకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అత్తిరాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఇబ్బందులు కలుగకుండా పోలీసులు, అగ్నిమాపక శాఖలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మహిళలకు రక్షణ కల్పించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌ఎండ్‌బి, ఆర్‌టిఎ, అధి కారులు పాల్గొన్నారు.



సూచనలు ఇస్తున్న సబ్ కలెక్టర్

అత్తిరాళ్ల క్షేత్రాన్ని దర్శించిన సబ్-కలెక్టర్

అత్తిరాల శైవ క్షేత్రాన్ని సబ్ కలెక్టర్ ఫార్మన్ అహ్మద్ ఖాన్ సోమవారం ప్రభుత్వ అధికారులతో కలసి సందర్శిం చారు. ఈ సందర్భంగా అత్తిరాల వద్ద నీటిసౌకర్యం, స్నానఘట్టాలు, ఆలయ పరిస రాలు పరిశీలించారు. ఏర్పాట్లపై శ్రద్ధ వహించాలని కోరారు. కార్యక్రమంలో ఇఒ కొండారెడ్డి, చైర్మన్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ రంగస్వామి

గంగమ్మ జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ఈ నెల 21,22 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే గంగమ్మ జాతరలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఏదైనా లోపించి భక్తులు ఇబ్బందులు పడితే ఆ శాఖ అధికారులపై చర్యలు తప్పవని ఆర్‌డిఒ రంగస్వామి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గంగమ్మ జాతరలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఒక్కొక్క శాఖ అధికారితో మాట్లాడారు. ముఖ్యంగా విద్యుత్తులో ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చాందిని బండ్లు పురవీధుల గుండా ఊరేగింపులో విద్యుత్తు తీగలు ఎక్కడా అంతరాయం కలగకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. భక్తులకు తాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని చెప్పారు. పారిశుధ్యంపై పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాతరలో ఎప్పటికప్పుడు భక్తులు సౌకర్యాల కోసం అధికారులు స్పందించాలన్నారు. జాతర ముగిసే వరకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇక్కడే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యాన్ని అందించాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సామల నరసింహారెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, డిటి నరసింహులు, ఎక్సైజ్ సిఐ విన్నీలత, ఎస్ఐ వినోద్ కుమార్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

'పాలవెల్లువ'తో రైతుల అభివృద్ధి

ప్రజాశక్తి-గాలివీడు

జగనన్న పాలవెల్లువ ద్వారా పాడి రైతుల అభివృద్ధి గణనీయంగా సాగుతుందని ఎంపిడిఒ శేఖర్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో అమూల్ పాల డైరీ టెక్నీషియన్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 13 రైతుభరోసా కేంద్రాల నుంచి 2 రూట్ల ద్వారా 27 పాల కేంద్రాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఒక కేంద్రానికి కార్యదర్శి, సహాయ కార్యదర్శిని కూడా నియమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. త్వరలో రైతుల వద్ద నుంచి పాలను కొనుగోలు చేసే అవకాశం లభించిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నూలువీడు పశు వైద్యాధికారి ప్రసాద్ అమూల్ కంపెనీ టెక్నీషియన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



గాలివీడు బస్టాండులో దర్శనమిస్తున్న బ్యానర్లు

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా తొలగని బ్యానర్లు

ప్రజాశక్తి-గాలివీడు

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఈనెల 9 నుంచి అమలులోకి వచ్చింది. మార్చి 13న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. 16న ఓట్ల లెక్కింపు ఉంటుంది. అంత వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా పట్టణంలో, మండలంలోని వివిధ గ్రామాల్లో ఎక్కడ చూసినా రాజకీయ నాయకుల కటౌట్లు, బ్యానర్లను అధికారులు తొలగించలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా అధికారులు రాజకీయంగా ప్రభావం చూపే బ్యానర్లను తొలగించక పోవడంపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు దృష్టి పెట్టి వాటిని తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జ్ఞానాంబికా విద్యార్థులకు స్పోర్ట్స్ స్కాలర్‌షిప్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ఎస్‌వి యూనివర్సిటీ స్పోర్ట్ స్కాలర్‌షిప్ అందజేసినట్లు కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురు ప్రసాద్ తెలిపారు. తమ కళాశాలకు చెందిన బాబా ఫక్రుద్దీన్ తేక్వాండో క్రీడలో గత నెల అమృత్‌నగర్‌లోని గురు నానక్ యూనివర్సిటీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాడని, అలాగే షేక్ ఫారుక్ గత నెల చత్తీస్‌ఘడ్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొన్నాడని తెలిపారు. ఎస్‌వి యూనివర్సిటీ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న ఇద్దరు విద్యార్థులకు రూ. 5000 చొప్పున స్పోర్ట్స్ స్కాలర్‌షిప్ అందజేసిందన్నారు. స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

నిర్బంధాలతో వాస్తవాలు దాచిపెట్టలేరు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నిర్బంధాలతో వాస్తవాలను దాచిపెట్టలేరని ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరసన తెలపడానికి వెళ్తున్న ఆప్ రాష్ట్ర, జిల్లా నాయకులను సోమవారం పోలీసులు నిర్బందించారు. ఈ సందర్భంగా ఆప్ జిల్లా ఉపాధ్యక్షులు జి.శశికుమార్, రాష్ట్ర కో-కన్వీనర్లు ఫణి రాజ్, నాగభూషణ, ఎన్‌టిఆర్ జిల్లా కన్వీనర్ పరమేశ్వర్, నూజివీడు యూత్ వింగ్ కన్వీనర్ కోటిలు మాట్లాడుతూ మోదీ-అదానీ స్కాం దేశ స్వాతంత్ర్యంలో ఇప్పటి వరకు జరిగిన అతిపెద్ద కుంభకోణంగా అభివర్ణించారు. 2014లో అదానీ ఆస్తులు రూ.37వేల కోట్లు, 2018లో ఆస్తి రూ.59 వేలకోట్లునున్న ఆస్తి 2022లో రూ.13 లక్షల కోట్లుకు చేరిందని ఆరోపించారు. అదానీకి బొగ్గు, గ్యాస్, కరెంటు, నీళ్లు, రోడ్డు, సిమెంట్, స్టీల్, ఎయిర్ పోర్టులు, ఓడరేవు లాంటివి మోదీ ఇచ్చారు. అదేవిధంగా 8 రోజుల్లో 65,400 కోట్ల ఎల్‌ఐసి మునిగి పోయిందని అన్నారు. దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇడి, సిబిఐ,సెబి అన్నీ మోసపూరిత చర్యలు తీసుకోవడంలో నిమగ్నమై ఉన్నాయన్నారు. ఇకనైనా ప్రధాని మోడీ కార్పొరేట్లకు దేశ ధనాన్ని దోచిపెట్టడం మాని ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని హితవు పలికారు. లేకుంటే ఆమ్‌ఆద్మీపార్టీ ద్వారా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



సబ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న సిఎవైడి అధికారులు

క్రీడాకారులకు మౌలిక సదుపాయాలు

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు సబ్‌సెంటర్‌లో క్రీడాకారులకు అనువుగా అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామని సిఎవైడి అధికారులు తెలిపారు. మంగళవారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అరవపల్లిలో జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కడప క్రికెట్ అసోసియేషన్ సబ్ సెంటర్‌ను మంగళవారం క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్‌ఆర్ డిస్టిక్ డిసిఒ ఖాజా మొహిద్దిన్, ఉమెన్ క్రికెట్ ఇన్‌ఛార్జ్, ఇసి మెంబర్ మెంబర్ విష్ణు , మెన్స్ సిఎవైడి అపెక్స్ మెంబర్ దౌల, ఐపిఎల్, రంజీ క్రీడాకారుడు విజయ్‌లు పరీ శిలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమెన్ క్రికెట్ క్రీడాకారులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. సబ్ సెంటర్ లోని మంచి క్రీడా కారులను గుర్తించి జిల్లా స్థాయి లో ఎంపిక చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎసిఎ వీడియో అనలిస్ట్ రెహ్మాన్, సబ్ సెంటర్ కోచ్‌లు గయాజ్, ఫిరోజ్ ఖాన్ లోడి, ట్రైనర్ కోటి, క్యురేటర్ హరి పాల్గొన్నారు.

ఆరోగ్యమేళా వారోత్సవాలు ప్రారంభం

కడప అర్బన్ : ఆయుష్మాన్ భారత్ - ఆరోగ్యమేళా వారోత్సవాలను వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో భాగంగా మంగళవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ హై స్కూల్ నుంచి ప్రారంభమై ఐఎంఎ హాలు, అప్సర సర్కిల్, గాంధీనగర్ హై స్కూల్, మహావీర సర్కిల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రజలు సైక్లింగ్, యోగాసనాల ద్వారా మానసిక ప్రశాంతత, కేన్సర్‌ను జయించవచ్చన్నారు.కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్, భాస్కర్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

'కెఎస్‌ఆర్‌ఎం'లో హీరో నూతన బైక్ ఆవిష్కరణ

కడప అర్బన్ : కెఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాలలో డిప్యూటీ సిఎంఅంజాద్ బాషా, కళాశాల చైర్మన్ కందుల ఓబుల్ రెడ్డి, ప్రముఖ డెంటల్ డాక్టర్ తిరుమల రావు సంయుక్తంగా హీరో నూతన బైక్‌ను కళాశాల విద్యార్థుల కేరింతల మధ్య బైకును ఆవిష్కరించారు. నూతన హంగులతో విడుదల చేసిన హీరో బైక్ ను విద్యార్థులు టెస్ట్ రైడ్ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, వంశీ నాయక్, వావ్ హీరో జనరల్ మేనేజర్ ఫ్రాన్సిస్, వావ్ హీరో సిబ్బంది పాల్గొన్నారు.



నూతన బైక్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సిఎం అంజద్‌బాషా



చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న కెవికె శాస్త్రవేత్తలు

చిరు ధాన్యాలతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-కలికిరి

చిరుధాన్యాల వినియోగంతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి కో-ఆర్డినేటర్ డాక్టర్ పాండురంగ తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా మంగళవారం మండలంలోని వేపులబైలు గ్రామ పంచాయతీలో కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు చిరుధాన్యాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పాండురంగ మాట్లాడుతూ చిరుధాన్యాలలో ఉన్నటువంటి పోషక విలువలు, ప్రాముఖ్యతను వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ వివిధ చిరుధాన్యాలు కుర్రలు, రాగులు, సజ్జలతో విలువ ఆధారిత ఉత్పత్తులు ఏవిధంగా తయారు చేసుకోవచ్చని విపులంగా వివరించారు. డాక్టర్ కె పీరు సాహెబ్ మాట్లాడుతూ తక్కువగా వనరులు, అవసరమైనటువంటి రాగులు, కొర్రలు రైతులు వీలైనంత ఎక్కువగా పండించాలని సూచించారు. విస్తరణ శాస్త్రవేత్త కె.మాధురి మాట్లాడుతూ చిరుధాన్యాల ఉత్పత్తిలో మన దేశం రెండో స్థానంలో ఉందని, మరింతగా పంటల ఉత్పత్తి పెంచి మొదట స్థానానికి తీసుకురావాలని తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంలో కెవికె ఆధ్వర్యంలో అనేక క్షేత్ర ప్రదర్శనలు అవగాహన కార్యక్రమాలు చేపడుతారని తెలిపారు. అవగాహనలో పాల్గొన్న వారికి రాగి, కొర్రలతో వండిన విలువ ఆధారిత ఉత్పత్తులను ఇచ్చారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఎ.శ్రీనివాసుల, కె.నవీన, గ్రామ వ్యవసాయ సహాయక అధికారి వి.మాధురి, పంచాయతీ సెక్రెటరీ జ్ఞానశేఖర్, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులకు ఈనెల 17న ఓపెన్ డే ప్రోగ్రాం ద్వారా డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి లేబరేటరీ, లైబ్రరీ, వ్యాయామశాల తదితర సౌకర్యాలను ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించనున్నారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు 15 నుంచి పరీక్షలు ప్రారంభమవు తున్నందున ముందుగానే ఓపెన్ డే ప్రోగ్రాంను చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల విద్యార్థులు, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రము, వృక్షశాస్త్రము, జంతు శాస్త్రము, కంప్యూటర్‌సైన్స్ ల్యాబ్‌లను పరిశీలించి అందులోని పరికరాలను గురించి అవగాహన పొందడమే గాక త్వరలో జరగబోయే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన ప్రయోగాలను చేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులు చదవడం అనేది మార్కుల కోసమే కాకుండా విషయ పరిజ్ఞానం పెంపొందించడం కోసం ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

యువకుడిపై కేసు నమోదు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మాయ మాటలతో నమ్మించి ఓ బాలికను తీసుకెళ్లిన యువకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ చక్రవర్తి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నిమ్మనపల్లి మండలం తవ్వళంకు చెందిన బాలికను గంగాపురం పల్లెకు చెందిన వెంకటరమణ కుమారుడు ప్రశాంత్ బాలికను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఈనెల 12న ఉదయం తన వెంట తీసుకెళ్లారన్నారు. అనంతరం వారు వెంకోజిగారిపల్లి సమీపంలోని గుర్రప్పస్వామి ఆలయం వద్ద ఉండగా బాలిక తల్లిదండ్రులకు సమాచారం రావడంతో వారు బాలిక వద్దకు వెళుచుండగా గమనించిన ప్రశాంత్ అక్కడ నుంచి పరారైనట్లు తెలిపారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నాటుసారా, కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-ములకలచెరువు

వేర్వేరుగా ప్రాంతాలలో నాటుసారా, కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఇబి సిఐ మల్లిక తెలిపారు. సిఐ కథనం మేరకు.. పెద్దమండ్యం మండలం, ఎన్‌ఎపి తాండాలో నాటు సారా అమ్ముతున్న రమాదేవి అనే మహిళను అరెస్ట్ చేసి 3లీటర్లు నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. అదే మండలం, వెలిగల్లుకు చెందిన పుల్లయ్యను అరెస్టు చేసి 5 లీటర్లు సారాను, ములకలచెరువు మండలం, చౌడసముద్రం గ్రామంలో కర్ణాటక మద్యం అమ్ముతున్న నారాయణమ్మ వద్ద నుంచి 25 కర్ణాటక మద్యం ఫాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అయిన వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించ నున్నట్లు సిఐ పేర్కొన్నారు.

నలుగురు ఎర్రచందన స్మగ్లర్లు అరెస్టు

16 దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

బాలపల్లి రేంజ్‌లో 16 ఎర్రచందనం దుంగలతో పాటు నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ అధికారి ఆర్ఐ కృపానంద తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాస్క్ ఫోర్స్ ఎస్‌పి చక్రవర్తి ఆదేశాల మేరకు బాలపల్లి రేంజ్ తుని కొండ ఫారెస్ట్‌లో పరిధిలో కూంబింగ్ చేస్తుండగా కొంతమంది ఇన్నోవా కారులో ఎర్రచందనం దుంగలను వాహనంలోకి చేరవేస్తూ కనిపించారని తెలిపారు. వారిని చుట్టుముట్టి దుంగలతో పాటు ఇన్నోవా కారు హీరో మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని వారి నుంచి రూ.80వేలు నగదును రికవరీ చేశారు. దీనికి సంబంధించి నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. రైల్వే కోడూరు మండలం నాగోల వెంకటరెడ్డి, బొడ్డు శ్రీనివాసుల రెడ్డి, మిరియాల నాగేంద్రబాబు, ఓబులవారిపల్లె మండలం అరికల మహేంద్ర, అనే నిందితులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిసిఐ చంద్రశేఖర్ దర్యాప్తు చేస్తున్నారని ఆయన తెలిపారు.



స్వాధీనం చేసుకున్న దుంగలు, పట్టుబడిన నిందితులతో పోలీసులు